# రెండవవైపు

**జాన్‌పాల్ విశాఖపట్నం దగ్గర వున్న గంభీరం గ్రామానికి వచ్చి నాలుగు మాసాలు దాటింది. అతని స్వదేశం అమెరికా. అతడు జంతు సంరక్షణ సమితి అనే సంస్థకు ఆద్యుడు. ఆ సంస్థ జీవకారుణ్య రంగంలో చేస్తున్న కృషికి చాలా దేశాలలో పేరు ప్రఖ్యాతులు వచ్చాయి, అతనికి జీవకారుణ్యవేత్తగా ప్రతిష్ఠ లభిస్తోంది.**

జాన్ పాల్‌కు మొదటి నుండీ భారతీయులంటే చిన్నచూపు. భారతీయులు జీవకారుణ్యం ఏ మాత్రమూ చూడలేనివారని, ఉత్త మూర్ఖులూ, మొరటువారూ అని అతని అభిప్రాయం. భారతీయులు తమ పెంపుడు జంతువులను కూడా ప్రేమతో చూడరని, పాడి పశువులను పెంచినప్పటికీ, వ్యవసాయ పనులకు వాటిని వినియోగించినప్పటికీ, వారు ఆర్థిక సూత్రాలకి మాత్రమే బద్ధులై వుంటారని, తమ పెంపుడు జంతువులను నిర్దాక్షిణ్యంగా చూస్తారని అతని అభిప్రాయం. తన ఈ సిద్ధాంతాన్ని ప్రత్యక్ష సాక్ష్యాలతో గ్రంథస్తం చేసి ప్రపంచానికి అందించాలనీ, దానితో పాటు భారతియులకు ఒక గుణపాఠం నేర్పాలని అతడు అమెరికా నుండి వచ్చినప్పటి నుంచి కృషి చేస్తున్నాడు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పర్యటిస్తూ విషయసేకరణకు కంకణం కట్టుకున్నాడు. అందులో భాగంగా ఆంధ్ర దేశంలో పర్యటన 'గంభీరం' గ్రామ నివాసం.

ఆంధ్రదేశంలో ముఖ్యంగా పాడినిచ్చే అవులను 'గోమాత'గా భావించడం, పూజించడం అంతా నటన అని, నిజంగా పల్లెటూరి ప్రజలకు అటువంటి విశాల దృక్పథం లేదని వాళ్ళకి ఆర్థిక దృక్పథమే ముఖ్యాంశమనే భావన అతనిలో నాటుకుపోయింది.

* * *

జాన్ "గంభీరం" గ్రామంలో ఒక చిన్న డాబా యిల్లు అద్దెకు తీసుకున్నాడు. తన వంట తనే చేసుకుంటాడు. ప్రక్క గ్రామాలకు, విశాఖపట్నం వెళ్ళి విషయసేకరణ చేస్తున్నాడు. ఒక రోజు బయట తన పని పూర్తి చేసుకొని వరండాలో కూర్చున్నాడు టీ.వీ. చూస్తూ.

'బాబూ'... ఎవరో పిలిచిన ధ్వని.

జాన్ బయటకు వచ్చాడు గదిలోంచి. ఎవరో వ్యక్తి, నడివయసువాడు రెండు చేతులు కట్టుకొని నిలబడ్డాడు. అతని పక్కనే ఒక అమ్మాయి ఎనిమిదేళ్ళు వుంటాయి.

"ఏం కావాలి?" వచ్చీ రాని తెలుగులో జాన్ అడిగాడు.

"బాబూ! ఈ మధ్యనే ఒక ఆవును కొన్నాను. ఈ పిల్లకి ఆవు పాలు తాగించమని డాక్టరుగారు చెప్పారు, బలహీనంగా వుందని. పిల్లది తాగిన తరువాత, ఇంకా రెండు లీటర్ల పాలు మిగులుతాయి. రోజూ, మీరేమైనా తీసుకుంటారేమోనని" ఆ వ్యక్తి దీనంగా చూశాడు.

జాన్‌కు ఆ పల్లెటూరి వ్యక్తి అభిప్రాయం తెలిసింది. అసలే అతనికి గ్రామీణులంటే చుల కన భావం. పైగా ఈ పేదవాడు పరోక్షంగా ఆర్థికసాయం చెయ్యమని అడుగుతున్నాడు. జాన్ "సరే! రోజూ ఉదయం లీటర్.. సాయంకాలం లీటర్" అన్నాడు.

"సారూ! డబ్బులు ఏ రోజు పాలకి ఆ రోజే ఇచ్చేయాలి మరి" అంది ఆ అమ్మాయి, గట్టిగా.

జాన్ విచిత్రంగా చూశాడు. ఆ అమ్మాయి వైపు. మనసులో అనుకున్నాడు "ఇంత చిన్న పిల్ల ఎంత డబ్బు ఆశ!"


తండ్రీ కూతుళ్ళు వెంటనే వెళ్ళిపోయారు. జాన్ గేటు దాటుతున్న వాళ్ళ ఇరువురిని అప్పుడు పరీక్షగా చూశాడు. చాలీచాలని బట్టలతో వాళ్ళ దయనీయ స్థితి అతనికి అసహ్యం కలిగించింది. వెంటనే ఇంట్లోకి వెళ్ళిపోయాడు విసురుగా.

* * *

ఆ రోజు నుంచి ప్రతిరోజు ఉదయం ఏడు గంటలకు, సాయంకాలం ఏడు గంటలకు ఆ అమ్మాయి పాలు తీసుకొని వస్తుంది. సాయంకాలం పాలు తీసుకున్న వెంటనే జాన్ డబ్బు ఇచ్చేస్తాడు. ఆ అమ్మాయి డబ్బు లెఖ్ఖ చూసుకొని వెళ్ళిపోతుంది. జాన్‌కు ఈ మధ్యనే తెలిసింది ఆ అమ్మాయి పేరు దుర్గ అని. రోజులు గడుస్తున్నాయి. జాన్ అంటే మొదట్లో వున్న భయం దుర్గకు తగ్గిపోయింది. జాన్‌కు కూడా దుర్గ అంటే ప్రారంభంలో వున్న అసహ్య భావం తగ్గుమొహం పట్టింది. "ఉన్నంతలో దుర్గ నీట్‌గానే వుంటోంది" అనిపిస్తోంది జాన్‌కి.


* * *

ఇద్దరి మధ్య చనువు పెరుగుతోంది. జాన్‌కు కొద్దికొద్దిగా వచ్చిన తెలుగూ, దుర్గకు అసలు రాని ఇంగ్లీషూ – ఈ రెండు భాషలూ కలిసి కొత్త భాష ఏర్పడింది. దుర్గ జాన్‌ను



## నటించమంటే జీవించారు

'ముజ్‌సే షాదీ కరోగే' సినిమాలో సల్మాన్ ఖాన్, అక్షయ్‌కుమార్‌లతో నటిస్తున్న ప్రియాంకా చోప్రాకి ఒళ్ళు హూనమైపోయిందట! కారణమేంటయ్యా అంటే ఆ ఇద్దరు కండల హీరోలు షూటింగ్ సన్నివేశాల్లో నటించండయ్యా అంటే జీవించేశారట. దాంతో పెయిన్ కిల్లర్ మాత్రలేసుకోవడం ప్రియాంక వంతయింది. "సినిమా సంగతేమో కానీ వాళ్ళతో నటించడం మాత్రం నాకు మహా కష్టమైపోయింది. ముఖ్యంగా ఇద్దరితో కలిసి వున్న పాట సన్నివేశాల్లో!" అంటూ తన పడ్డ కష్టాలు చెప్పుకొచ్చింది ప్రియాంకా చోప్రా!



"అంకుల్" అని పిలుస్తోంది. మిగిలినది, చెప్పాల్సిన విషయం తెలుగూ, కొన్ని ఇంగ్లీషు మాటలతో కలిపి చెబుతోంది. అలాగే జాన్ కూడా.

ఒకరోజు జాన్ "రోజూ మనీ ఏం చేస్తావ్?" అడిగాడు.

దుర్గ "గౌరికి మేత కొనాలి కదా!" పెద్ద పెద్ద కళ్ళు మరింత పెద్దవి చేసి చెప్పింది దుర్గ.

"గౌరి.. అంటే"

"గౌరి అంటే అమ్మ. నాకు రోజూ పాలు ఇస్తుంది కదా! మిల్క్.."

జాన్‌కి కొద్దికొద్దిగా అర్థమైంది. దుర్గ ఆవును మదర్‌లా చూసుకుంటుందన్న మాట. గౌరి అని పేరు కూడా పెట్టింది. పైగా గౌరి మేత కోసమే రోజు తను ఇచ్చిన డబ్బులు వాడుతోంది. జాన్‌కి దుర్గ అంటే అభిమానం మరింత పెరిగింది.

## శాంతి ప్రభాకర్

* * *

ఒక రోజు సాయంకాలం జాన్ ఆ కుగ్రామం ఎలా వుంటుందో చూడాలని బయలుదేరాడు. మట్టిరోడ్డు, రెండు వైపులా చిన్నచిన్న పాకలు, అక్కడక్కడా బురద గుంటలు, అప్పుడే కుండపోతగా కురిసిన వర్షం కొద్ది తెరిపి ఇచ్చింది. రోడ్డు మీదకు కొట్టుకు వచ్చిన ఆకులు, అలమలు, చెత్త, చెదారం, అతనికి అసహ్యం అనిపించింది.

# టీనేజర్స్ కోసం మేకప్ టిప్స్



❋ చర్మం పట్ల సరైన శ్రద్ధ తీసుకోవడం పన్నెండేళ్ళ వయసు నుంచి మొదలెట్టాలి.

❋ రకరకాల క్రీముల్ని మొహమ్మీద ప్రయోగించడం మానుకోవాలి. నిపుణుల సలహాతో అవసరమైనవి మినిమమ్ కాస్మెటిక్స్ మాత్రమే వినియోగించాలి.

❋ లిప్‌స్టిక్, మస్కారాలాంటివి ఫ్రెండ్స్‌తో షేర్ చేసుకోకూడదు.

❋ డార్క్ కలర్ లిప్‌స్టిక్ పిల్లలు వాడకూడదు.

❋ ఎక్కువ నీరు తాగాలి.

❋ లేట్ నైట్స్‌కి నో చెప్పండి. అందంగా, ఆకర్షణీయంగా కనబడాలంటే త్వరగా నిద్రపోయి, త్వరగా లేవాలి.

❋ మొటిమలను మేకప్‌తోనో, క్రీమ్‌తోనో కాకుండా ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్ల ద్వారా ఎదుర్కోండి.

❋ పొడవు, రంగు, బరువు ఇవన్నీ సరిగా ఉంటాయో వుండవోనని బాధపడే అమ్మాయిలే ఎక్కువ. వాటి గురించి ఆలోచించడం మాని, సమతులాహారం తీసుకుంటూ, వ్యాయామం చేయాలి. అలా చేస్తే చక్కని శరీరాకృతి మీ సొంతమవుతుంది.

❋ ఐస్‌క్రీమ్, ఫాస్ట్‌ఫుడ్స్ ఎప్పుడన్నా ఓసారి తింటే పర్వాలేదు. పాలు, పండ్లు, తాజా కూరగాయలు మొలకెత్తిన ధాన్యాల్లాంటివి మాత్రం రోజూ తీసుకోవాలి.

– డి. బి.

"ఈ మూర్ఖులు వుండే వాతావరణమే ఈ విధంగా జుగుప్స కలిగిస్తుంటే వీళ్ళ పాడిపశువులు, అవి నివసించే షెడ్డు, పరిసరాలు ఎంత అధ్వాన్నంగా వుంటాయో" జాన్ మనస్సులో అనుకున్నాడు, ఎదురుగా వున్న నీళ్ళ గుంటను దాటుతూ.

ఇంతలో 'అంకుల్' అని దుర్గ పిలుపు వినబడింది. దుర్గ పరికిణీ పైకి పట్టుకొని పరుగెత్తుకుంటూ వచ్చి "మా యింటికి రండి అంకుల్! అమ్మను చూద్దురుగాని. ఈ రోజు సంక్రాంతి పండుగ కూడాను" అని జాన్ చెయ్యి పట్టుకొని బలవంతాన లాక్కుపోయింది.

దుర్గ "ఇదే మేము వుండే ఇల్లు. అంటే హౌస్. దాని వెనకనే మదర్ ఇల్లు" అంటూ జాన్‌ను ఒక పాక వైపు తీసుకొని వెళ్ళింది.

జాన్ "దిస్ హట్" అంటూ లోపలికి వెళ్ళాడు. ఆ చిన్న గుడిసెలో ఒక మూల రాటకు తాడుతో కట్టిన 'గౌరి' కనబడింది. జాన్ గౌరిని చూడడం అదే మొదటిసారి. గౌరి శుభ్రంగా నీటిలో స్నానం చేసినట్లుగా మెరుస్తోంది. స్వచ్ఛమైన పాల నురుగులాంటి తెల్లని ఛాయలో. దాని నుదుటిపై కుంకుమ బొట్టు, కొమ్ములకి బంతిపూల గుత్తులు, మెడలో హారంలాంటి గొలుసు, దానికి ఒక చిన్న గంట. మెడలో మందార పూల మాల. గౌరిని చూడడానికి రెండు కళ్ళూ చాలలేదు జాన్‌కి. ఆశ్చర్యంతో నలువైపులా చూశాడు. 'హట్' చిన్నదైనా నీట్‌గా వుంది. బురద ఏమీ లేదు. నేల కూడా చదును చేసినట్లుగా వుంది. అందమైన రంగు రంగుల ముగ్గులతో ఆకర్షణీయంగా వుంది. ఒక చిన్న తొట్టెలో మంచినీళ్ళు, ఆ ప్రక్కనే లేత గడ్డి మోపు, ఒక బకెట్‌లో ఉలవలు, తవుడు కలిపిన మిశ్రమం అతనికి కనిపించాయి.

" ఈ రోజు సంక్రాంతి. మా పెద్ద పండగ. అందుకే అమ్మకు పూజ చేస్తున్నా. ఈ పిచ్చి అమ్మకి ఏమీ తెలియదు" అంది దుర్గ గౌరి గంగడోలు ఆప్యాయంగా నిమురుతూ.

అప్పుడు జాన్‌కి అర్థమైంది. ఆ రోజు తెలుగువారి హార్వెస్ట్ ఫెస్టివల్ అని. ఆ రోజు తమ 'పాడి' ని కూడా తెలుగువారు పూజిస్తారని.

ఇంతలో దుర్గ "అమ్మకి డిన్నర్ టైమైంది సారూ!" అంటూ గౌరిని ప్రేమతో రాస్తూ లేపచ్చిక తినిపిస్తోంది. గౌరి తల పక్కకి తిప్పితే "మా అమ్మవి కదూ! ఈ కొద్దీ తినాలి. లేకపోతే కడుపు ఎలా నిండుతుంది? నాకు కోపం వస్తుంది. కోపం వస్తే నేను పాలు తాగను మరి" అంది బుంగమూతి బిగిస్తూ.

గౌరి తనకి ఏదో అర్థమైనట్లు దుర్గ చేతి లోంచి పచ్చగడ్డిని తన నోటిలోకి లాక్కుంది. దుర్గ తన చేతితో ఆప్యాయంగా గంగడోలు నిమురుతోంది. గౌరి పచ్చగడ్డిని నమలడం ప్రారంభించింది. దుర్గ మొహం ఆనందంతో నిండిపోయింది.

ఇంతలో దుర్గ తండ్రి వచ్చాడు. "ఇదయ్యా వరస. నేను చస్తున్నా ఈ దుర్గ తోటి, ఆ గౌరి తోటి. ఏ జన్మ బంధమో" అన్నాడు ప్రేమతో కూడిన మదలింపుగా. దుర్గ సంతోషంతో పక్కున నవ్వింది.

అప్పుడప్పుడే తెలుగువారి ఆచారాలు, గ్రామీణుల అలవాట్లు, ఆటపాటలు, కొద్దిగా తెలుగుభాష అర్థమైన జాన్‌కు ఈ అవ్యాజమైన అనురాగ దృశ్యం చూసిన తరువాత మతి పోయినట్లయింది. తాను చూస్తున్నది కలా లేక నిజమా అని అతనికి అనుమానం వచ్చింది కూడా. తన దేశంలో ఇటువంటి మనోహర దృశ్యం చూడగలడా! జాన్ వెంటనే తన బేగ్‌లోంచి కెమెరా తీసి గౌరి మెడను ప్రేమతో కౌగలించుకున్న దుర్గ ఫొటో ఒకటి తీసు కున్నాడు, ఆపుకోలేని ఆవేశంతో.

❋ ❋ ❋

రోజూ దుర్గ, గౌరి గురించి ఏదో ఒక కొత్త విషయం చెబుతూనే ఉంటుంది.

"సారూ! ఈ రోజు గౌరికి పట్టీలు చేయించా కాళ్ళకి, గాజులు చేయించా చేతు లకి. నేను వెండి పట్టీలూ, గాజులు కొను క్కున్నాను కదా! గౌరికి కూడా మువ్వల గజ్జెలు చేయించా. ఇత్తడివే అనుకోండి. అది నడుస్తూ వుంటే ఎంత అందంగా ఉందో తెలుసా సారూ" అని చెప్పింది ఒక రోజు ముఖం విశా లంగా చేసుకొని.

దుర్గ గౌరికి నాలుగు కాళ్ళు అంటే ఒప్పుకోదు. రెండు చేతులు, రెండు కాళ్ళు అనాలట. మనుష్యులకి దానికి తేడా ఏమిటి? అని వాదిస్తుంది. ఎవరైనా ఏ వస్తువునైనా లేక

ఏ ప్రాణినైనా ప్రేమిస్తే అలాగే ఆలోచిస్తారేమో! ఈ పోలిక జాన్‌కి ఊహించడానికే అందడం లేదు.

ఇంకో రోజు "అంకుల్ ఈ రోజు నేను చేతికి గోరంటాకు పెట్టుకున్నా. ఎంత బాగా పండిందో చూడండి. గౌరి కాళ్ళకు, చేతులకూ పెట్టాను. దానికి కూడా ఎర్రగా పండింది. ఎంత ముద్దుగా వుందో చూడడానికి" అంది పరుగెత్తుకొని వచ్చి. జాన్‌కు మతిపోయింది ఆవు కాళ్ళకి మెహందీ అలంకరణ.

"అవును దుర్గకు గౌరి అంటే ఆరాధన. గౌరి యొక్క ప్రతి శరీరభాగం - తల, కళ్ళు, చెవులు, గంగడోలు, కాళ్ళు ఒకటేమిటి అన్నీ ఆ బాలికకు ఆరాధనా అవయవాలే. గౌరి ప్రతి జీవచేష్టా ఆమెకు ప్రియమైనదే, అపురూపమైనదే" అనుకున్నాడు మనసులో.

❋ ❋ ❋

ఇటువంటి సంఘటనలు ఎన్నో గౌరి, దుర్గల మధ్య చోటు చేసుకుంటూ వున్నాయి. ఈ ఘటనలు చూసిన తరువాత జాన్ భావాలలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకున్నాయి. "ఈ ప్రజలు మూర్ఖులు కారు. మొరటువారూ కాదు. దుర్గలాంటి ఒక చిన్న పిల్లే. తన ఆవును అంత ప్రేమతో పెంచుతూ వుంటే గ్రామీణులు తమ పాడి పశువులను ఇంకా ఎంత జాగ్రత్తగా చూసుకుంటున్నారో! నా అంచనా తప్పు. నేను వీళ్ళకి జంతు సంరక్షణ గురించి చెప్పేదేమిటి? నాకంటే వీళ్ళు వేయి రెట్లు ఈ విషయంలో అధికులు" అనుకున్నాడు జాన్ పాల్.

❋ ❋ ❋

గౌరి, దుర్గల ఎన్నో మరపురాని అనుభూతులు హృదయంలో పదిలం చేసుకున్నాడు జాన్. అతడు తన దేశం వెళ్ళిపోయే రోజులు దగ్గర పడ్డాయి. గౌరి పాలు ఇవ్వడం మానివేసిందట. రోజు రోజుకీ చిక్కిపోతోందట. దుర్గ గౌరి అనారోగ్యం విషయం చెప్పి ఏడుస్తోంది. గౌరి భోజనం కూడా చెయ్యటం లేదట. అంటే మేత తినడం లేదన్నమాట. దుర్గ కూడా బెంగతో చిక్కిపోతోంది. ఆ పాప రెండవ తరగతి చదువుకొంటోంది. స్కూల్ మానేసి గౌరి దగ్గరే వుండిపోతోంది, గౌరికి ఎప్పుడు ఏ అవసరం వస్తుందో అని.

❋ ❋ ❋

రోజులు భారంగా గడుస్తున్నాయి. ఒక రోజు దుర్గ ఏడుస్తూ జాన్ దగ్గరకు వచ్చింది. "అంకుల్ అమ్మకు కడుపులో కేన్సర్ అట. ఇంక ఎక్కువ రోజులు బ్రతకదట. అందుకే ఏమీ తినడం లేదు. డాక్టరుగారు చెప్పారు. ఆపరేషన్ చేస్తే బ్రతుకుతుంది. కానీ ఒక ఆవు ప్రాణం రక్షించడానికి అంత డబ్బు ఎవరైనా ఖర్చుపెడతారా? మేం పూర్ కదా!" అంటూ జాన్‌ని పట్టుకొని రోదించింది. దుర్గ పడుతున్న మానసిక సంక్షోభం చూసి జాన్ మనసు వికలం చెందిపోయింది.

❋ ❋ ❋

రావలసిన రోజు రానే వచ్చింది. జాన్ ఇంటి నుండి ఎయిర్ పోర్ట్‌కు బయలుదేరుతున్నాడు. ఇంతలో గబగబా పరుగెత్తుకొని వచ్చింది దుర్గ. "అంకుల్, మీరు వెళ్ళిపోతున్నారా? ఇప్పుడే అమ్మను మట్టిలో కలిపేసి వచ్చేశా. నాకు రోజూ పాలు ఇచ్చి నన్ను బ్రతికించి తాను వెళ్ళిపోయింది. నా ఋణం తీరిపోయింది. ఎవరో అమ్మ పోయిందని తెలిసి తీసుకుపోడానికి వచ్చారు. డబ్బు కూడా చాలా ఇస్తామన్నారు. నేను ఒప్పుకోలేదు. అమ్మ చర్మంతో చెప్పులు, బేగ్‌లు చేసి అమ్ముతారట. నేను అమ్మను ఎలా అమ్ముతాను? మా యింటి వసారాలోనే అమ్మను జాగ్రత్తగా నేలలో పడుకోబెట్టాను" అంది లేత చేతులతో కన్నుల నుండి ఏకధారగా స్రవిస్తున్న కన్నీరు తుడుచుకుంటూ.

జాన్‌కు కూడా విపరీతమైన వ్యధ, దుఃఖం కలిగాయి. ఆ అమాయక బాలిక కోమల వదనాన్ని చూస్తూ వుండిపోయాడు. ఇంతలో చటుక్కున ఏదో జ్ఞాపకం వచ్చినట్లు బేగ్ తీశాడు. అందులోంచి ఒక ఫోటో తీసి దుర్గ చేతికి ఇచ్చాడు.

"దుర్గా! దిస్ ఈజ్ మై గిఫ్ట్ టు యూ!"

దుర్గ ఆ ఫోటో తీసుకొని చూసింది. అది తాను గౌరి మెడను ప్రేమతో కౌగిలించుకొని ముద్దుపెడుతున్న చిత్రం. మమతానురాగాల ప్రతీక. ఆ ఫోటోను హృదయానికి హత్తుకొని జాన్ కాళ్ళకు నమస్కారం పెట్టింది. జాన్ దుర్గ తలపై రెండు చేతులు పెట్టి, దీవించాడు, "గౌరి నాకు కూడా మదరే" అంటూ.

జాన్ కారు ముందుకు సాగిపోయింది. ❋

## పెరగనున్న కార్టూన్, యానిమేషన్ చిత్రాల జోరు

మనం సాధారణంగా సినిమాల్లో కార్టూన్ల ప్రయోగం చాలా తక్కువగా చూస్తూ వుంటాం. సినిమా టైటిల్స్‌లోనో, లేదా హాస్య సన్నివేశాల లోనూ మ్యూజిక్‌తో పాటు వీటిని ఉపయోగిస్తారు నిర్మాతలు. కానీ 'యష్‌రాజ్ ఫిలిమ్స్' వారు ఇటీవల నిర్మించి విడుదల చేసిన "హమ్-తుమ్" అనే హిందీ సినిమా ఈ పరిస్థితిని పూర్తిగా మార్చనుంది. ఈ చిత్రంలో కార్టూను సన్నివేశాలని మొట్టమొదటిసారిగా ముఖ్య చిత్రకథలో మేళవించి ఘనవిజయం సాధించారు.

దీనితో కార్టూన్ సినిమా తయారీలో ఒక కొత్త మలుపు వచ్చిందనే చెప్పాలి. ఇప్పటి వరకూ చిన్నచిన్న యానిమేషన్స్‌లో, నిమగ్నమైన కంపెనీలెన్నో ఈ కొత్త అవకాశాలని గ్రహించి అమెరికా, ఫిలిప్పీన్‌లలోని పెద్ద



కంపెనీలతో సంబంధాలు కుదుర్చుకొని కార్టూన్ ఫిల్ములు తయారీకి ఉపక్రమించాయి. టి.వి. ఛానల్స్‌లో మనం తరచు చూసే కార్టూన్ సీరియల్స్, వాణిజ్య ప్రకటనలూ కూడా ఈ వ్యాపారం వృద్ధి చెందడానికి దోహదమిస్తున్నాయి. మనదేశంలో కార్టూన్లు తయారుచేసే సంస్థలు ఎక్కువగా బెంగుళూరు, ముంబయ్‌లలో ఉన్నాయి.

మనదేశం ఈ రంగంలో చాలా ఆలశ్యంగా అడుగుపెట్టినప్పటికీ త్వరలో ప్రపంచంలోనే అగ్రస్థానం వహిస్తుందనడంలో అతిశయోక్తి లేదనిపిస్తుంది. వాణిజ్య నిపుణుల అంచనా ప్రకారం ఈ పరిశ్రమ ప్రస్తుతం సాలీనా చేస్తున్న 500 మిలియన్ డాలర్ల వ్యాపారం 2005 సంవత్సరానికి 1.5 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుతుందంటున్నారు.

\- వి.కె. మోహన్